

# ఈ కాలంలో ఒక అబ్బాయి

కేశిరాజు ఫణిప్రసాద్

"మనం ఈ కాలం వాళ్ళం. మన మాటలు, మన చేతలు అన్నీకూడా మనలోని వివేకాన్నీ, విజ్ఞతనీ వ్యక్తం చెయ్యాలి. ఎదుట వారికి ఆదరంగా ఉండాలి." చక్కటి భావాలను నింపుకున్న అతని మాటలు ఆ సభలో కూర్చున్న వారినే కాకుండా వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలను కూడా ఆకట్టుకుంటున్నాయి. పోటీలో పాల్గొంటున్న తోటి వారు కూడా అతను తమ ప్రత్యర్థి అన్న మాట మరిచిపోయి ఎంతో ఆసక్తిగా వింటూ కూర్చున్నారు.

న్యాయ నిర్ణేతల్లో ఒకడినైన నేను కూడా అతని వాగ్ధాటిని వింటూ, అతన్ని పరిశీలనగా చూడసాగాను. చక్కటి విగ్రహం, అతనిలోని మాటి మనస్తత్వాన్ని వ్యక్తంచేసే కళ్ళు చూడగానే అతనిలో ఏదో ప్రత్యేకత ఉందనిపిస్తుంది. వీటితో పాటు అతను మంచి వక్త కూడా. అతని పేరు వాసు. పేరు కూడా చాలా క్లుప్తంగా ఉంది.

పోటీలు పూర్తయినాయి. పోటీలో పాల్గొన్న వారందరూ ఫలితాల కోసం ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఒక గంట సేపు న్యాయ నిర్ణేతల మధ్య చర్చలు జరిగిన తరవాత ఎవరికి బహుమతి రావాలో నిర్ణయం తీసుకున్నాం. పోటీలు నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులు వేదికపై కెక్కి గెలుపొందిన వారి పేర్లు ప్రకటించారు. వక్తృత్వంలో మొదటి బహుమతి "శ్రీ వాసు." ఆ హాలు లోని వారి ఉత్సాహం చప్పట్లతో ప్రతిధ్వనించింది!

కార్యక్రమం పూర్తయింది! ఇక వెడదామని అనుకుంటూ ఉంటే "నమస్కారం మాస్టారూ" అన్న పిలుపు వినిపించిన వేపు చూశాను.

వాసు నా దగ్గర కొచ్చాడు. "మీ కథలు నేను చాలా చదివానండి. మీరు తీసుకునే ఇతివృత్తం, కథను నడిపే తీరు చాలా బావుంటాయి. కాని మీ కథల్లో పాత్రల వైఖరీ మాత్రం కథ మొదటి నుంచీ చివరివరకూ ఒక్కలా ఉండదు" నిర్మొహమాటంగా మాట్లాడుతున్న అతను నా కెంతో నచ్చాడు! "మీరు కథలు వ్రాస్తుంటారా?" అతని మాటలు వింటూ వాసు అనే పేరు ఎక్కడో వార పత్రికలో చూసినట్టు నాకు జ్ఞాపకం వచ్చింది!

"అవును, మాస్టారూ! ఏదో ఇప్పుడిప్పుడే వ్రాస్తున్నాను" అంటూ తన కథల గురించి కాస్సేపు వివరి-

లాడు! యువతరం సమస్యలపైన, యువతరం ప్రవర్తనకు సంబంధించిన కథలు వ్రాయటం అంటే అతని కిష్టం అని అతని మాటల వలన నాకు తెలిసింది! అప్పుడు ఒక విషయం చటుక్కున జ్ఞాపకానికి వచ్చింది!

"అన్నట్లు వాసుగారూ! ప్రతి ఆదివారం సాయంకాలం మా స్నేహితులంతా మా ఇంటి కొస్తుంటారు. వాళ్ళు వ్రాసిన కథలు చదివి వినిపిస్తుంటారు! కథలు విన్నాక ఒకరి కొకరం వాటిని విమర్శించడం జరుగుతూంటుంది!" ఎవరెవరు వస్తుంటారో కూడా చెప్పాను! అందరూ పేరు పొందిన రచయితలే! మా వాళ్ళ పేర్లు వినగానే ఆశ్చర్యపోయాడు వాసు! మా సమావేశం చాలా సరదాగా ఉంటుంది. మీరు కూడా మీ రచనలు పట్టుకుని రండి! వాసును కూడా రమ్మని ఆహ్వానించాను! ప్రతి ఆదివారం తప్పకుండా వస్తానని చెప్పాడు! అన్నట్లు, వాసుగారూ! మరోమాట, మా వాళ్ళందరూ నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా ప్రతి రచనను కూడా విమర్శిస్తారు! అందుకు మీరు బాధపడకూడదు."

అతను నా కేసి చూసి నవ్వాడు.

ఆరోజు ఆదివారం—సాయంకాలం ఆరుగంటలు దాటింది! అనుకున్నట్టుగా మా సాహితీ స్నేహితులంతా వస్తారు కాబట్టి అవసరమైన ఏర్పాట్లు చేసి పడక కుర్చీలో కూర్చుని సిగరెట్ కాలుస్తూ కాలక్షేపం చేస్తున్నాను.

"హల్లో, సార్. మీరు కూర్చున్న పద్ధతి ఏదో కథ గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నట్టుగా ఉంది." లోపలికొస్తూనే మాట విసిరాడు కృష్ణ. పలకరింపుగా నవ్వుతూ కూర్చో మన్నాను! "గురూ, నువ్వు కథను గురించే ఆలోచిస్తున్నావని నిరూపించటానికి నా దగ్గర సాక్ష్యం కూడా ఉంది," మెట్ల మీద నిలబడి అంటున్నాడు చందూ! "లోపలి కొచ్చి ఆ సాక్షిని మా క్కూడా పరిచయం చేస్తే బావుంటుంది." తను లోపలి కొస్తూ చందూను కూడా లోపలికి తీసుకొచ్చాడు మోహన్.

"గురువుగారు కాలుస్తున్న సిగరెట్‌ని ఎంతో ఆప్యాయంగా అంటిపెట్టుకున్న ఆ యాష్ నిజాన్ని నిరూపించగల సాక్షి." చందూ మాటలు వింటూ నా చేతిలో ఉన్న సిగరెట్ వేపు చూశాను.

"మనిషి చేసే పనులకు సాక్షులు ఉంటుంటారు. కాని మనసులోని ఆలోచనలకు కూడా సాక్ష్యం చూపెట్టగలిగావంటే నీ సమయస్ఫూర్తికి నా జోహార్లు." లోపలికి వచ్చి చందూతో చెయ్యి కలుపుతూ అన్నాడు జగన్నాథ్.

"నేను కూడా : చ్చేశాను, మాస్టారూ" అంటూ చేతిలో కవరుతో అడుగు పెట్టాడు సూర్యం! "చూడు, బుజ్జీ. నీ అంతట నువ్వే వచ్చావా, లేకపోతే నువ్వు వ్రాసిన కథ నిన్నిక్కడకు తోసుకొచ్చిందా?" నిలదీసి మరీ అడిగాడు చందూ! "ఎలా వస్తే మాత్రం ఏమిటి? నేను రావడం కదా ముఖ్యం." తనని తాను సమర్థించుకున్నాడు సూర్యం! వాతావరణం ఎంతో ఉత్సాహంగా... ఉల్లాస పూరితంగా ఉంది!

"నమస్కారం, మాస్టారూ!" గుమ్మంలో నిలబడి ఉన్నాడు వాసు. "రండి, రండి లోపలికి" అంటూ కూర్చోమని కుర్చీ చూపెట్టాను. మా స్నేహితులందరికీ వాసుని ఫలానా అని పరిచయం చేశాను! వెంటనే మా వాళ్ళందరూ తమని తామే పరిచయం చేసుకున్నారు!

"మీరు వ్రాసిన కథను తెచ్చినట్టున్నారు! చదవండి, సార్, వింటాం!" అడిగాడు చందూ! కొత్తవాళ్ళు వ్రాస్తున్న కొత్త కథలు వినటం ఎంతో ఇష్టం చందూకు! "అవును, సార్, మీ కథను వినిపించండి." వినటానికి సిద్ధంగా సర్దుకుని కూర్చున్నాడు కృష్ణ! అతను అలా సర్దుకుని కూర్చోడానికి కారణం లేకపోలేదు! కథ వింటూ, అందులోని పాత్రలను, సన్నివేశాలనుబట్టి బొమ్మలు ఎలా వేస్తే బావుంటుందో వూహించుకుంటాడు కృష్ణ!

"వినిపించండి, సార్, మీ కథ. విని ఎలా ఉందో చెపుతాం." తొందర చేశాడు. విమర్శ ఎలా ఉన్నా ఎదుర్కోటానికి సిద్ధపడమనే భావాన్ని వ్యక్తం చేస్తున్నాయి జగన్నాథ్ మాటలు.

"గురూగారూ, మీరు ఏమీ అనుకోకపోతే కొంచెం గట్టిగా, స్పష్టంగా చదవండి, సార్." ప్రోత్సాహంగా అన్నాడు చందూ! కథల్లోని పాత్రలు, అవి పలికే సంభాషణలు వింటూ, వాటిమీద జోకులు వెయ్యటం చందూకు ఉన్న గమ్మత్తయిన నేర్పు! "మన మంతా నిశ్శబ్దంగా ఉంటే వాసుగారు తమ కథను వినిపిస్తారు!" సీరియస్‌గా అంటూ హాస్యాన్ని పలికించాడు మోహన్ తన మాటల్లో! "అవునవును, నేనూ అదే అంటున్నాను మొదట, మోహన్. ఆ తరువాత మనమంతా నిశ్శబ్దంగా ఉండాలి." సమాధానం చెప్పాడు చందూ! "సైలెన్స్!" అరిచాడు జగన్నాథ్. వాసు నావైపు చూశాడు. కథను చదవమని అతనికేసి చూస్తూ తలూపాను!

వాసు కథను చదవడం మొదలెట్టాడు. ఇతివృత్తానికి అనుగుణంగా కథను మలచటానికి వాసు ఎంతో జాగ్రత్త తీసుకున్నా డనిపిస్తోంది—అతని కథ వింటూ అనుకున్నాను!

కథలోని మాటలు ఎక్కడైనా అర్థం కాకపోతే ఇంకొకసారి చదవమని అడిగి మరీ చదివిస్తూ వింటున్నాడు జగన్నాథ్! కథలోని ప్రతి అంశాన్నీ ఎంతో జాగ్రత్తగా పరిశీలించి ఒక అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటాడు అతను! కథలోని సన్నివేశాలను, పాత్రల కదలికలను అతి శ్రద్ధగా గమనిస్తూ, ఏవో ఆలోచనలను తన మనసులోనే చిత్రీకరించుకుంటున్నాడు కృష్ణ! సంభాషణలను, వాటిలోని భావాలను జాగ్రత్తగా వింటున్నాడు చందూ! కథ నడిచే తీరును పరిశీలించడం మోహన్ అలవాటు. ఇలా మా అందరి మధ్య కూర్చుని తన కథని చదివి వినిపించడం పూర్తి చేశాడు వాసు. వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంది. తన కథ అందరికీ నచ్చిందో లేదో, ఎవరు ఎటువంటి విమర్శ చేస్తారో అనే భావాలు కలగాపులగంగా వాసు కళ్ళలో కదలాడుతున్నాయి.

"మీరు తీసుకున్న అంశానికి తగ్గట్టుగా కథను, నడిపించడంలో మీరు ఎంతో జాగ్రత్త తీసుకున్నారు—అదే కావలసింది." తన మాటను చెప్పాడు మోహన్! "మనం తీసుకున్న కథ ఎటువంటిదైనా అందులో హాస్యంకూడా సందర్భ సహితంగా ఉండాలి. అప్పుడే కథలో రిలీఫ్ ఉంటుంది." చందూ మాట్లా

దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!



నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ దగ్గర, తెనాలి.

బ్రాంచి: 26, వార్ బోగ్‌రోడ్, వి, దాసు—17

ప్రతివారికి ఉపయోగకరమైన
పుస్తకాలు

| | |
|---|---|
| ఎలెక్ట్రిక్ అండ్ రేడియో గైడ్ | 15/— |
| టి. వి. సర్వీసింగ్ మేడ్ ఈజీ | 20/— |
| సెక్స్ అట్లాస్ (అమెరికా ప్రచురణ) | 12/- |
| 60 రంగు బెడ్‌రూం ఫొటోలు | 12/50 |
| కొక్కోకశాస్త్రము 88 బొమ్మలతో | 12/50 |
| ఫొటోగ్రాఫీ ఆర్టు | 10/— |
| వివాహ జీవితము | 10/— |
| స్పెషల్ ప్రైవేట్ ఫొటో ఆల్బమ్ | 30/— |
| కామసూత్ర (వాత్స్యాయన) | 15/— |
| డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ | 10/— |
| టైలరింగ్ అండ్ కటింగ్ | 10/— |

పోస్టేజి అదనం రు. 4/-

**STAR BOOK DEPOT (AP)**
**Chhapeti, Aligarh (UP)**

మీకు బేబీ/బాబు కావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే విరాశ చెందిన సోదరీ మణులు అనేకులు మా వలనే లచే సంతాన వంతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

చాడు. "మనం రూపకల్పన చేసే పాత్రలకు పరిమిత మైన భావాలు, కొన్ని అలవాట్లు ఉంటాయి. వాటిని అనుసరించే కథలో మొదటి నుండి చివరివరకూ పాత్రల హావభావాలు కదలాలి!" కృష్ణ తన వూహను చెప్పాడు! "అన్ని రకాలుగానూ మీరూ ఒక మంచి కథను వ్రాశారు." అందరికంటే ఆఖరున తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు జగన్నాథ్!

"ఇన్నాళ్ళు కథలు వ్రాయటమే కాని, ఇలా పెద్ద వాళ్ళ ముందు చదవటం నా కిదే మొదటిసారి, మాస్టారూ! కాని ఇలా మీ కందరికీ చదివి వినిపించటం నాకు ఎంతో బావుంది, సార్." ఇంటికి వెళ్ళిపోతూ అన్నాడు వాసు!

అతి తక్కువ కాలంలోనే వాసు ఎన్నో మంచి కథలు వ్రాశాడు. అతడు రాసిన ప్రతి రచనకూడా ముందు నాకు చూపెడుతుంటాడు. అంతేకాకుండా ప్రతి ఆదివారం సాయంకాలం మా ఇంట్లో జరిగే సమావేశానికి ప్రతిసారీ ఒక కొత్త కథను వ్రాసి పట్టుకొస్తుంటాడు! ఇలా వాసూ, నేనూ దగ్గర స్నేహితులమయ్యాం!

పరిచయాలను స్నేహంగా మారుస్తూ, స్నేహాలను అతి సన్నిహితం చేస్తూ కాలం అతి వేగంగా ముందుకు పరిగెడుతోంది!

ఉదయం తొమ్మిది గంటలు దాటింది! అది నాకు ఆఫీసుకు వెళ్ళవలసిన టైము! ఆఫీసులో పదిన్నరకు ఉండాలంటే మా ఇంటి నుంచి బస్‌లు దొరికి, పట్టుకొని, లోపలికి వెళ్ళగలిగి ఆఫీసు కెళ్ళేప్పటికి అమూల్యమైన జీవిత కాలంలో చాలాసమయం వృథా అయిపోతూంటుంది! ఇలా వృథా కావటం అలవాటు అయింది కనుక బాధ పడటం మానేశాను!

సిగరెట్ కాలుస్తూ బస్‌కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉన్నాను! స్టాప్‌లు ఉన్నవి కేవలం బస్‌కోసం నిలబడే వాళ్ళకే తప్ప బస్‌లు ఆగటానికి కాదూ అన్న విషయాన్ని తెలియజేస్తూ రెండు బస్‌లు అతి వేగంగా వెళ్ళిపోయాయి. బస్ దొరుకుతుందో లేదో అని సతమతమైపోతుంటే, అనుకోకుండా ఒక బస్ వచ్చి సరిగ్గా స్టాపులో ఆగింది!

బస్ లోపలి కెక్కటానికి ఉన్నవి మూడే మెట్లయినా, ఆ మెట్లమీద ఉన్నవాళ్ళను తప్పించుకుని లోపలికి వెళ్ళటం చాలా [illegible] అనిపించింది! "ఆఫీసుకు టైమైపోతూంది" [illegible] చేతి కున్న వాచీ హెచ్చరించడంతో ఎలాగోలా అతి ప్రయత్నం మీద ఫుట్‌బోర్డు దగ్గరి కెక్కాను

ఎక్కేవాళ్ళ, దిగే వాళ్ళ మధ్య ఫుట్‌బోర్డు మీదే నిలబడిపోయిన మన్ను తగిలి మనుషుల మధ్యలో ఇరుక్కుపోతున్న నా కాళ్ళు, నా చేతులతో సహా నా శరీరాన్ని పూర్తిగా బస్ లోపలికి లాక్కునే టప్పటికే శరీరం, మనసూ రెండూ అలసిపోయాయి. గమ్మత్తేమిటంటే, బస్‌లో మాత్రం కొంచెం ఖాళీగానే ఉంది! అయినా కూర్చోటానికి చోటు మాత్రం లేదు! అలాగే నిలబడి ఉన్నాను, కనీసం నిలబడడానికైనా అవకాశం దొరికినందుకు సంతోషిస్తూ!

బస్‌లో వాతావరణం చాలా గమ్మత్తుగా ఉంది! బస్ లోపల ఉక్కగా ఉందని కిటికీలోంచి మొహం బయటపెట్టి వూపిరి పీలుస్తున్న వాళ్ళు కొంతమందయితే అంత ఉక్కలోనూ సిగరెట్ కాలుస్తూ ఉపశమనం పొందుతున్నవాళ్ళు మరి కొంత మంది!


"హల్లో, మాస్టారూ! ఇలా కూర్చోండి." వెనక నుండి పిలుపు వినపడితే అటువేపు చూశాను! నవ్వుతూ కనపడ్డాడు వాసు! 'అతన్ని చూసి చాలా రోజులైంది' అనుకుంటూ అతని దగ్గరి కెళ్ళాను! "మీరిలా కూర్చోండి" అంటూ తను లేవబోయాడు! "పరవాలేదు, మీరు కూర్చోండి" అని బలవంతం చెయ్యబోతుంటే, "పక్కస్టాపులోనేనుదిగుతున్నాను— మీరు కూర్చోండి" అని వాసు పక్కన కూర్చున్నాయన లేచి సీటు నా కిచ్చాడు!

ఇంతలో కండక్టరు మా దగ్గరి కొచ్చాడు! జేబులోంచి డబ్బులు తీస్తూ "మీరు టిక్కెట్టు తీసుకున్నారా?" అని అడిగాను వాసుని. అతను తీసుకున్నట్టుగా తలూపటంతో నేను నా ఒక్కడికి టికెట్ తీసుకున్నాను!

వాసు, నేను ఏవో కబుర్లు చెప్పుకుంటున్నాం! ఉన్నట్టుండి వాసు మాట్లాడటం మానేసి మా ముందరి సీట్లో కూర్చున్న వ్యక్తి కేసి సీరియస్‌గా చూస్తున్నాడు. అతను కాలుస్తున్న సిగరెట్ పొగ సూటిగా మా మొహాల్లోకి కమ్ముకొస్తూంది! వాసు అతనితో సిగరెట్ ఆర్పమని చెప్పాడు! అతను ఒక్కసారి గాఢంగా పీల్చి సిగరెట్ ఆర్పేశాడు.

"చదువుకున్న వాళ్ళే ఉండి, బస్‌లో సిగరెట్ కాలిస్తే తోటివాళ్ళు ఇబ్బంది పడతారన్న ఇంగిత జ్ఞానంకూడా లేదు!" నాతో అంటున్నట్టుగా అన్నాడు వాసు! నిర్మొహమాటంగా మాట్లాడటం అతనికి బాగా అలవాటు! బస్ ఏదో స్టాప్‌లో ఆగింది! "అసలు వీళ్ళంతా ఎందు కిలా ప్రవర్తిస్తారో అర్థం కాదు, మాస్టారూ! ఎక్కేవాళ్ళకి, దిగేవాళ్ళకి మధ్య అలా అడ్డంగా మెట్లమీద నిలబడక పోతే ఏం చెప్పండి. ఎక్కేవాళ్ళు, దిగేవాళ్ళు ఎంత అవస్థ పడుతున్నారో చూడండి! బస్‌లోపల ఖాళీగా ఉన్నా అలా ఫుట్‌బోర్డు మీదే నిలబడి సిగరెట్ కాలుస్తుంటారు! పొరపాటున

చిత్రం — ఎస్. వీరస్వామి



ఆ సిగరెట్ ఎవరికైనా తాలిందంటే ఎంత ప్రమాదం," వాసు మాటల్లో ఎంతైనా నిజం ఉంది! కాని ఇతనికిఉన్న ఆలోచనలు, ఈ రకం మనస్తత్వం ఈ కాలం కుర్రాళ్ళలో చాలా తక్కువ! ప్రతి క్షణంకూడా జీవితాన్ని సూటిగానూ, నిర్మొహమాటంగానూ బ్రతకాలనుకునే మనిషి ఈ వాసు! నిజానికి ఈ కాలం కుర్రాళ్ళతో కలవని తత్వం అతనిది! అతని మాటలు వింటూ అనుకున్నాను!

బస్ కదిలింది. "వీటన్నింటినీ ఇతివృత్తంగా తీసుకుని ఒక చక్కటి కథ వ్రాయండి!" సరదాగా అన్నాను. వాసు నవ్వుతూ తలూపాడు!

ఆగవలసిన చోటు కాకపోయినా ఉన్నట్టుండి రోడ్డుకి ఒక పక్కగా ఆగిపోయింది మా బస్. కాసేపటికి బస్‌లో ముందునుండి, వెనకనుండి చెకింగ్ ఆఫీసర్లు ఎక్కుతున్నారు. వాళ్ళకేసి మాసి అప్రయత్నంగా నిట్టూర్చాను.

అనుకోకుండా లేచి నిలబడ్డాడు వాసు! "మాస్టారూ, నేను ఇక్కడదిగిపోతున్నాను" అని చటుక్కున అన్నాడు. "అదేమిటి మీరు దిగవలసిన స్టాప్ ఇది కాదుగా!" అడిగాను! "కాని నా కిక్కడో అర్జంటు పని ఉంది, ఇప్పుడే జ్ఞాపకం వచ్చింది!" సమాధానం కోసం ఎదురు చూడకుండా కంగారుగా మెట్లదగ్గరి కెళ్ళిపోయాడు, ముందున్న వాళ్ళని తప్పించుకుంటూ! సరిగ్గా అతనికి ఎదురొస్తూ టికెట్ చూపించమని అడిగాడు చెకింగ్ ఆఫీసర్! జేబులు తడుముకుంటూ ఏదో అంటున్నాడు వాసు! కండక్టర్‌ని పిలిచి అడిగాడు చెకింగ్ ఆఫీసర్! అతను వాసుకేసి సీరియస్‌గాచూశాడు. "నేను టికెట్ తీసుకోమని అడిగాను, సార్! కాని ఇతను టికెట్టు తీసుకున్నట్టుగా చెప్పాడు! రెండోసారి ఆ సీటు దగ్గరి కెళ్ళినప్పుడు కూడా తీసుకున్నాననే చెప్పాడు! కావలిస్తే అదుగో—ఆయన్ని అడగండి" అంటూ నన్ను చూపించాడు. ఏం మాట్లాడాలో తెలియని అయోమయావస్థలో ఉన్నాను నేను!

తరువాత కండక్టర్ వాసు రిస్ట్‌వాచీ స్ట్రేప్‌లో మడతపెట్టిన ఒక చిన్న కాగితాన్ని లాగాడు! అది చూస్తే ఎప్పటిదో పాత టికెట్! బస్‌లో అందరూ వాసుకేసి అసహ్యంగా చూస్తున్నారు.

'ఏదైనా మాట్లాడుతాడేమో వాసు' అని అతనికేసి చూస్తూ కూర్చున్నాను! కాని వాసు తల వంచుకుని నిలబడి ఉన్నాడు! "తప్పు చేసినవాడు ఎవడైనా, ఎటువంటి వాడైనా తల వంచుకుని నిలబడి తీరాలి, మాస్టారూ!" అని వాసు నాతో మాటిమాటికీ అంటూ ఉండే మాటలు నా మనసు మూలమూలల్లో ప్రతిధ్వనిస్తున్నాయి!

అందరూ చూస్తుండగానే వాసుని చెయ్యి పట్టుకుని తీసుకెళ్ళి పోతున్నారు చెకింగ్ ఆఫీసర్లు! "ఇదిగో, సార్, ఇలాంటి వాళ్ళవల్లనే మా ఉద్యోగాల్లో రిమార్కులు పడుతూ ఉంటాయి. మా నీతికీ, మా నిజాయితీకి అసలు గుర్తింపు లేకుండాపోతూ ఉంటుంది." కండక్టరు నన్ను ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ బస్ కదలటానికి బెల్ ఇచ్చాడు.

బస్‌లో ఉన్న ప్రజలంతా వాసు ప్రవర్తనను ఏదో వింతగా చూస్తూ వాళ్ళు అసహ్యించుకుంటూండగానే ఒక్క కుదుపుతో బస్సు కదిలింది! *